క్లుప్తంగా

డీఈఎల్‌ఈడీ పరీక్షలకు 108 మంది హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): డీఈఎల్‌ఈడీ పరీక్షల్లో భాగంగా బుధవారం నిర్వహించిన మూడో సెమిస్టర్ పరీక్షకు 63 మందికి 60 మంది అభ్యర్థులు హాజరయ్యారని, ముగ్గురు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈఎల్‌ఈడీ ఒకటో సెమిస్టర్ పరీక్షకు 50 మంది అభ్యర్థులకు 48 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కేసులూ నమోదు కాలేదని తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు నగరం, మండలాల్లోని వివిధ సబ్‌స్టేషన్ల పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు, వార్షిక మరమ్మతుల నిమిత్తం ఈ నెల 26వ తేదీన పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. పడమర వీధి, పాత బస్టాండు సెంటర్, వసంతమహల్ సెంటర్, రామకృష్ణాపురం, గ్రీన్ సిటీ, హనుమాన్ నగర్, గొల్లాయగూడెం, గులాబి తోట, నెహ్రూకాలనీ, కొబ్బరితోట, వంగాయగూడెం పరిసర ప్రాంతాల్లో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆటో నగర్, కొమడవోలు రోడ్డు, సాయి నగర్, మల్కాపురం, ప్రాంతాల్లో ఉదయం 6.30 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు. పోణంగి ప్రాంతం, పోణంగి రోడ్డు ప్రాంతం, సుంకరవారి తోట, శ్రీపర్రు, మానూరు, కలకుర్రు, వైఎస్సార్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

తంగెళ్లమూడి సబ్‌స్టేషన్ పరిధిలో..

ఏలూరు రూరల్ : తంగెళ్లమూడి సబ్‌స్టేషన్ పరిధిలో లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం ఈ నెల 26వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేబీపీ నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఆర్‌సీ కాలనీ, మావయ్యతోట, ఎస్ఎంఆర్‌నగర్, వీవీనగర్, మార్కెట్ యార్డ్, ఆర్టీసీ కాలనీతో పాటు రైల్వే స్టేసన్ రోడ్డు, ఆదివారంపేట, లక్ష్మీవారపుపేట, గన్‌బజార్ పరిసరాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఎంపీ కోటగిరిని కలిసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి బుధవారం కలిశారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంపై చర్చించారు. ఇటీవల జంగారెడ్డిగూడెం వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎలికే పవన్‌కుమార్ ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను పరిచయం చేసుకున్నారు. పెరుగ్గూడెం సర్పంచ్ యలమర్తి రేవతిరామకృష్ణ, సీతంపేట సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు ఉన్నారు.


35వ డివిజన్ ప్రచారంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, సూర్యనారాయణ


12వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కాపా రఘు


రెండో డివిజన్‌లో ప్రచారం చేస్తున్న పార్టీ క్లస్టర్-3 అధ్యక్షుడు మైబాబు

ఏలూరు.. ఫ్యాను జోరు

ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ


23వ డివిజన్‌లో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని, చిత్రంలో నూర్జహాన్, బొద్దాని


23వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నాని


ఫిరంగుల దిబ్బలో వరుడిని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తున్నారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ విజయం కోరుతూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఏలూరు 23వ డివిజన్‌లో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే నాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు కార్పొరేటర్ కలవకొల్లు సాంబ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మేయర్ షేక్ నూర్జహాన్ పాల్గొన్నారు. బుధవారం ఉదయం ఏలూరు టూటౌన్ 35వ డివిజన్‌లో నగర డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అందించిన సంక్షేమాన్ని గుర్తుచేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కాగని అచ్చిబాబు, గేదెల సూర్యనారాయణ, కొత్తల చంద్రశేఖర్, కత్తిరి వెంకటేశ్వరరావు, బంకూరు వీరబాబు, కంది రాంబాబు తదితరులు ఉన్నారు.

- వన్‌టౌన్ 12వ డివిజన్ మార్కండేయ స్వామి గుడి, నాపరాళ్ల సందు తదితర ప్రాంతాల్లో నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాపా రఘు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బండ్లమూడి సునీల్, తదితరులు ఉన్నారు.
- వన్‌టౌన్ రెండో డివిజన్‌లో కార్పొరేటర్ జున్నూరి కనకనరసింహారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ క్లస్టర్-3 అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వీవర్స్ సొసైటీ చైర్మన్ కొల్లి పాక సురేష్, పార్టీ నాయకులు తిప్పాని రామ్మోహనరావు, పప్పు కూర్మారావు, కల్లూరి వీరరాఘవులు, సోరాబత్తుల అప్పారావు, లక్ష్మణరావు, బాబి, పూర్ణ, బురిడీ వెంకాయమ్మ ఉన్నారు.

మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు


దెందులూరులో మోడల్ పోలింగ్ స్టేషన్

దెందులూరు: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం దెందులూరు గ్రామ సచివాలయంలో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్టు దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బీ. లావణ్యవేణి అన్నారు. పోలింగ్ నమోదుకు ఓటర్లు వచ్చేటప్పుడు పోలింగ్ స్టేషన్‌లో ఉద్యోగుల స్థానాలు, అవలంభించాల్సిన విధానంపై ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల పరిశీలకులు మోడల్ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తారన్నారు.

నేడు అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం

పెదపాడు: వట్లూరు, వేంపాడు, కొక్కిరపాడు, కలపర్రులో గురువారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయన కార్యాలయం బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 నుంచి 12గంటల వరకు వట్లూరులో, సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు వేంపాడు, కొక్కిరపాడు, కలపర్రులో ఎమ్మెల్యే కొఠారు ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

పెరుగ్గూడెంలో ఉపాధి పనులు

దెందులూరు: పెరుగ్గూడెంలో బుధవారం అంకన్న చెరువు పూడికతీత పనులను ఉపాధి పనులు ప్రారంభించారు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు కొలతలు ఇచ్చి పర్యవేక్షించారు. ప్రతిరోజూ కూలీలు ఉదయం వచ్చి ఎండ తీవ్రత తగలకుండా పనులు ముగించుకుని క్షేమంగా ఇంటికి వెళ్లాలని సూచించారు.

ఉంగుటూరులో 15 నామినేషన్లు

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో ఇప్పటికి 15 నామినేషన్లు దరకాస్తు చేసినట్లు ఆర్వో ఖాజా వలి వెల్లడించారు. గురువారం ఒక్కరోజునే నాలుగు నామినేషన్లు వేసినట్లు తెలిపారు. నేకూరి ఆశీర్వాదం (స్వతంత్ర), పొట్ల ధర్మరాజు (నవరంగ కాంగ్రెస్), పుప్పాల శ్రీనివాసరావు (వైఎస్సార్ సీపీ), పుప్పాల ఆదివల్లి రమణి (వైఎస్సార్ సీపీ) తరపున నామినేషన్లు వేశారని ఆర్వో తెలిపారు. 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు మాత్రమే నామినేషన్లకు అనుమ తి ఉంటుందని, 3 గంటలకు కార్యాలయంలో ఉన్నవారికి అనుమతి ఇస్తామని చెప్పారు. 26న పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు. 27, 28 తేదీలు సెలవులు కావడంతో 29న విత్‌డ్రాలు చేసుకోవచ్చునని ఆర్వో ఖాజావలి తెలిపారు. సువిధ యాప్ ద్వారా 276 దరకాస్తులు రాగా 234 దరకాస్తులకు అనుమతులు ఇచ్చామని, 42 తిరస్కరించామని ఆర్వో తెలిపారు. 19 వాహనాల్లో 13 వాహనాలకు అనుమతిచ్చామని ఆర్వో ఖాజావలి చెప్పారు.

'సీఎం జగనన్న కోసం పనిచేస్తాం'


ఎమ్మెల్యే నానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వలంటీర్లు

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో మళ్లీ వైఎస్సార్ సీపీ విజయానికి తామంతా సైనికుల్లా పనిచేస్తామని.. సీఎం జగనన్న ప్రభుత్వం ఏర్పాటే తమ ప్రధాన లక్ష్యమని ఏలూరు 6వ డివిజన్‌లోని వలంటీర్లు ప్రతినబూనారు. ఏలూరు 6వ డివిజన్ వెంకటాపురం 1వ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 20 మంది వలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయటంలో వలంటీర్ల పాత్ర కీలకమైందని, స్వచ్ఛందంగా ప్రజలకు సేవలు చేస్తున్న వలంటీర్లకు జగనన్న ప్రభుత్వం రాగానే మంచి జరుగుతుందని హామీ ఇచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు బుద్ధిచెబుతారని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్ సుంకర చంద్రశేఖర్ ఉన్నారు.

మేడేని విజయవంతం చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న భజంత్రీ శ్రీనివాస్

ఏలూరు (టూటౌన్): కార్మిక శక్తి, కార్మిక వర్గ ఐక్యత, సత్తాను చాటి చెప్పే విధంగా మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. యూనియన్ ఏలూరు ఆఫీసు బేరర్ల సమావేశం స్థానిక శ్రీ కాశీవిశ్వేశ్వర కల్యాణ మండపంలో బుధవారం నగర యూనియన్ అధ్యక్షుడు యలగాడ దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. వై.శివకుమార్, బంగారు దుర్గాప్రసాద్, సీహెచ్ మోసెస్, కాకాని సుబ్బారావు, గోవాడ మల్లేశ్వరరావు, బంగారు మధు, కదర బోయిన భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	30	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	30	చిక్కుడు కాయలు	88
వంకాయలు (కాంతులు)	34	చామదుంపలు	48
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	04, 06
బెండకాయలు	22	కంద	64
పచ్చిమిర్చి	50	బీట్‌రూట్	34
కాకర కాయలు	30	కీరా దోస	36
బీరకాయలు	24	ఫ్రెంచ్‌బీన్స్	120
బీరకాయలు (పందిరి)	44	అల్లం	170
క్యాబేజీ	34	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	36-46	పాలకూర	10
దొండకాయలు	32	చుక్కకూర	10
బంగాళదుంపలు	32	తోటకూర	07
ఉల్లిపాయలు	25	గోంగూర	07
గోరుచిక్కుడు	36	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణి	--
అనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	68
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	30

బీసీలంటే బ్యాక్ బోన్ క్లాస్

- ఏలూరులో పెద్దపీట
- కీలక పదవుల్లో బీసీ నేతలకు ప్రాధాన్యత
- మేయర్, సాహిత్య అకాడమీ, ఇడా, ఏఎంసీ పదవుల కేటాయింపు


పి.శ్రీలక్ష్మి, సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్


షేక్ నూర్జహాన్, ఏలూరు మేయర్


బొద్దాని శ్రీనివాస్, ఇడా చైర్మన్


నెరుసు చిరంజీవులు, ఏఎంసీ చైర్మన్

ఏలూరు టౌన్: బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు.. బ్యాక్ బోన్ క్లాస్ అని నిరూపించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. రాజకీయ రంగంలో దశాబ్దాలుగా కొన్ని కులలు, వర్గాలు మాత్రమే పెత్తనం చెలాయించగా, సమాజంలో అధిక సంఖ్యలో ఉన్న జనాభా నిర్లక్ష్యానికి గురైంది. వైఎస్సార్ సీపీ సర్కారులో బీసీలు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అభ్యున్నతి సాధించే దిశగా అడుగులు పడుతుండడం పట్ల బీసీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సీఎం జగన్ బాటలోనే వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా రథసారధిగా, ఎమ్మెల్యే ఆళ్ల నాని నియోజకవర్గంలో బీసీలకు పెద్దపీట వేశారు. సామాజిక సమతుల్యతను పాటిస్తూ జయహో బీసీ అంటూ బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

జయహో బీసీ

ఏలూరు నియోజకవర్గంలో బీసీలకు కీలక పదవులు కేటాయించటంతోపాటు, వైఎస్సార్ సీపీలోనూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తూ ఆయా వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ముస్లిం సామాజికవర్గానికి చెందిన షేక్ నూర్జహాన్‌కు ఏలూరు నగర మేయర్‌గా మరో అవకాశం ఇచ్చి ప్రోత్సహించారు. భవిష్యత్తులోనూ మరింత ఉన్నత స్థాయి పదవులు కల్పించేందుకు పార్టీ నేతలు నిర్ణయించారు. యాదవ సామాజికవర్గానికి చెందిన పిల్లంగోళ్ల శ్రీలక్ష్మికి రాష్ట్ర స్థాయిలో సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్‌గా నియమించారు. శ్రీలక్ష్మి 2019 ఎన్నికల్లో గోపాలపురం నియోజకవర్గానికి ఎన్నికల పరిశీలకురాలిగా పార్టీ విజయానికి కీలక పాత్రపోషించారు. శ్రీలక్ష్మి తాజాగా ఉండి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా తన సత్తా చాటున్నారు. వైఎస్సార్ సీపీలో మొదటినుంచీ జెండా మోస్తూ.. ఎమ్మెల్యే ఆళ్ల నాని అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయంగా తనకంటూ ప్రత్యేకత చాటుకుంటున్న పార్టీ ఏలూరు నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్‌కు ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా కీలక పదవిని కట్టబెట్టారు. ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)లో దశాబ్దాలుగా ఎప్పుడూ బీసీలకు అగ్రస్థానం దక్కలేదు. ఈ నేపథ్యంలో ఏలూరు తంగెళ్లమూడి ప్రాంతానికి చెందిన బీసీ నాయకులు నెరుసు చిరంజీవులుకు ఏఎంసీ చైర్మన్ పదవి ఇవ్వటం విశేషం. అగ్రకులాలు మాత్రమే ఏఎంసీలో పెత్తనం చెలాయించగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో బీసీలకు తొలిసారి కుర్చీ దక్కింది.

ఓటుబ్యాంకుకే పరిమితం చేసిన టీడీపీ

టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టీఆర్ బీసీల అభివృద్ధికి పాటుపడగా, అనంతర పరిణామాల్లో చంద్రబాబు బీసీలను కేవలం ఓటు బ్యాంకుకే పరిమితం చేశారు. బీసీలకు వృత్తుల ఆధారంగా ఎన్నికల సమయంలో చిన్నచిన్న తాయిలాలు వేస్తూ ఓట్లు వేయించుకోటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన అనంతరం బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాజకీయ పదవులు, నామినేటెడ్ పదవుల్లోనూ, పార్టీ కీలక పదవుల్లోనూ అగ్రతాంబూలం దక్కేలా చేశారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని రాజకీయంగా బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ.. కీలక పదవులను కేటాయించేలా ప్రత్యేక శ్రద్ధ వహించారు. గత చరిత్రకు భిన్నంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తూ అండగా నిలుస్తున్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	25
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	34
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	45
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	35

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	22
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.15	4822	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	28
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	09
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	25
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	18
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	33
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	25
ఏలూరు -తిరుపతి	16.00	4830	19

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం


వైఎస్సార్ సీపీ దెందులూరు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నెరుసు నాగసత్యం

దెందులూరు: దెందులూరులో బుధవారం ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, టీటీడీ బోర్డు మెంబర్, నియోజకవర్గ పరిశీలకులు నెరుసు నాగసత్యం వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ విజయానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, దెందులూరు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఎంపీటీసీ తాళ్లూరి నాగరాజు, పార్టీ కార్యదర్శులు గొల్లా వీరాస్వామి, చల్లా మేరిరాజు, కట్టా ఏసుబాబు, మండల రైతు విభాగ డైరెక్టర్ బత్రాజు సత్యనారాయణ, యువజన విభాగం మండల అధ్యక్షుడు గొరిపర్తి శ్రీను, పార్టీ నాయకులు ఉన్నారు.